


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 18, ఫిబ్రవరి 2026


# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




ఖమ్మం, ఖమ్మం, సూర్య బ్యూరో

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.











## ప్రతి విద్యార్థి చదివేలా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బోధన ప్రక్రియలు నిర్వహించాలి

### అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ






# కాంగ్రెస్ ను గెలిపించారు... అభివృద్ధి సంగతి నేను చూస్తా



**– ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానంతో ఇల్లందు పట్టణ ప్రజలు అభ్యర్థులను గెలిపించారని, ఇక అభివృద్ధి సంగతి తాను చూసుకుంటానని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. పట్టణంలో త్రాగినీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు తదితర మౌలిక సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధులను రప్పించే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇల్లందులో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఆదరణ ఎంతో గొప్పదని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు పనిచేస్తారని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన సంబంధిత వార్డు కౌన్సిలర్ కు తెలియపరిస్తే తక్షణమే పరిష్కారం లభిస్తుందని అన్నారు. పాలకవర్గ చైర్మన్, సభ్యులు ప్రజలను తమ సొంత తోబోట్టువులుగా చూసుకోవాలని, వారి సమస్యలను తమ సమస్యలుగానే భావించి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు సైతం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. పాలకవర్గ సభ్యులు గెలవగానే సరిపోదని, ఉదయాన్నే లేచి తమ వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులకు చెప్పి పరిష్కరించుకోవాలని కోరారు. ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పాలకవర్గం పనిచేయాలని, ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని, అవినీతి అక్రమాలకు తావివ్వకుండా స్వచ్ఛమైన పరిపాలన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన నూతన చైర్మన్, కౌన్సిల్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డేనియల్ మాట్లాడుతూ



ధనిక, పేద తారతమ్యాలు చూడకుండా పేదవాని పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, ఇందుకు నిదర్శనం ఇల్లందు మున్సిపాలిటీ పాలక వర్గమేనని అన్నారు. కోట్ల రూపాయలు ఎర చూపినప్పటికీ పనిచేసే కార్యకర్తల వైపే కాంగ్రెస్ అధిష్టాన వర్గం మొగ్గు చూపుతోందని అన్నారు. అనంతరం వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కాసేపు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, చల్లా శ్రీనివాస్, మండల రాము, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, పట్టణ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రేఖ స్వరూపను సన్మానించిన ప్రముఖ న్యాయవాది



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపల్ ఎనిమిదవ వార్డు నుండి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రేఖ స్వరూప రవి శంకర్ ను ప్రముఖ న్యాయవాది ఎస్. సత్యనారాయణ దంపతులు శాలువాతో సత్కరించారు. వార్డు ప్రజల ఆధారాభిమానాలతో గెలుపొందిన రేఖ స్వరూప సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా స్వరూప భర్త రేఖ రవిశంకర్ వార్డులో ఏ సమస్య వచ్చినా అధికారులను సంప్రదించి పరిష్కరించడం, అవసరమైతే తన సొంత డబ్బు ఖర్చు చేసి వార్డు ప్రజల అవసరాలను తీర్చడం వారి గెలుపుకు ముఖ్య కారణమని సత్యనారాయణ అన్నారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ ఇంకెన్నో పనులు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# మండలంలో ప్రారంభమైన అమ్మానాన్న పిల్లలు చారిటబుల్ ట్రస్ట్...

**–ట్రస్ట్ ఆధ్వర్యంలో రామాలయానికి రూ 1,0116,లు అందజేత.**
**– శ్రీరంగపురం ప్రాథమిక పాఠశాలకు రూ 10,వేలు అందజేత..**
**–మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ..**
**–వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ...**
**–సొంత ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం...**
**–చైర్మన్ జాడి మాధవరావు..**






కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– మహాశివరాత్రి పర్వదినాన కరకగూడెం మండలంలో అమ్మ నాన్న పిల్లలు చారిటబుల్ ట్రస్ట్ తమ కార్యకర్తలను ట్రస్ట్ చైర్మన్ జాడి మాధవరావు తమతల్లి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా అనంతరం గ్రామపంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్న రామాలయానికి రూ 1లక్ష 116 లు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం శ్రీరంగపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు పాఠశాల అవసరాల నిమిత్తం రూ 10వేలు అందజేశారు. తదనంతరం మండల పరిధిలోని పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం తాటి గూడెం గ్రామపంచాయతీలో వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేసి ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ జాడి మాధవరావు మాట్లాడుతూ. తమ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమను ఉన్నత చదువులు చదివించడంతో మేము ఈ స్థాయిలో ఉండి మరల సొంత మండలానికి సేవ చేసే అదృష్టం దక్కడం తమకంతగానో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మండలంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా అమ్మానాన్న పిల్లలు ట్రస్టు పనిచేస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ప్రోత్సహించే విధంగా 10వ తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను గుర్తించి వారికి నగదు బహుమతి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ట్రస్టు ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు మండలంలో ట్రస్ట్ సమితి సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని వారి ద్వారా సమాచారం అందిస్తే తక్షణమే సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. తదనంతరం అనంతారం రామాలయ కమిటీ సభ్యులను శాలవతో సత్కరించారు. ట్రస్ట్ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి ఆలయ అభివృద్ధిలో ట్రస్టు భాగస్వామ్యం కావడం పట్ల వారు ఆనంద వ్యక్తం చేశారు. ట్రస్టు సేవలను ఉపయోగించుకుంటూ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు పూజా మాధవ్, కార్యదర్శి జాడి దేవేంద్ర వరప్రసాద్, ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామనాథం, జాడి కోటేశ్వరరావు, మండల కమిటీ నాయకులు రామంటెంకి పూర్ణచందర్రావు,సతీష్ దినేష్,దుర్గం ప్రేమ్ జాడి విజయ్, యువకులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందజేత



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆళ్లపల్లి మండల పలు గ్రామ పంచాయతీల సర్పంచులు కార్యకర్తలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి పలు పంచాయతీల సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు ఇందిరమ్మ ఇల్లు,పలు అభివృద్ధి పనుల సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం రామనరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్,సర్పంచులు సుతారి రమాదేవి,పాయం సూర్యకాంతం,మోకాళ్ళ చంద్రశేఖర్, కల్తి వెంకటేశ్వర్లు, మర్కోడు ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పర్వీన్, వార్డు మెంబర్లు నరేందర్, రామారావు,రత్నకుమారి, పార్టీ నాయకులు సుతారి కృష్ణ,పాయం సత్యనారాయణ,కార్యకర్తలు ముప్పారపు రాము,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతుల్లో పాల్గొన్న జూలూరుపాడు మండల పరిధిలోని సర్పంచ్‌లు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న సర్పంచుల శిక్షణ తరగతులకు జూలూరుపాడు మండల పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు హాజరయ్యారు.పాల్వంచ నవభారత్ లోని మన్మోహన్ సింగ్ విశ్వవిద్యాలయం పాల్వంచ నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్ విశ్వవిద్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ సర్పంచు లకు పంచాయితీ రాజ్ చట్టం,గ్రామ పరిపాలనా వ్యవహారాలు,భాధ్యతలపై శిక్షణా కార్యక్రమలో వివరించారు.గ్రామ పంచాయితీ పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి,సర్పంచ్ ల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎంపీఓ తులసిరామ్, సర్పంచ్ లు కొరసా రమేష్, భూక్య ప్రసాదు, గుగులోతు సునీత, లావుడియా ధ్వలి,ధరంసోత్ పద్మ, బానోతు మంగీలాల్, భూక్యా అరుణ, భూక్యా చంద్రబాబు, బుక్య లక్ష్మీ, బానోతు బుల్లి, బోడా దుర్గా, బానోత్ జ్యోతి,అక్కుల నరసింహారావు, బానోతు కృష్ణ, లకావత్ రెడ్డి, గడిగ సింధు, సంగం లక్ష్మీకుమారి, బాదావత్ రాంబాబు, బానోతు సుమలత, తాటి సువార్త, చింత జగన్నాథం, అంగోతు రామారావు, గంగావత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అరుణాచలంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర తొలి,మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ జాతిపిత కె కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కేసీఆర్ నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే రోజులలో ముఖ్యమంత్రి కావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తధానంతరం గుడి ప్రాంగణంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ముత్యాల రాజేష్, జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్ పాల్గొన్నారు.



# అశ్వారావుపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**-ధన బలం, రౌడీయిజంతోనే కాంగ్రెస్ గెలుపు**
**-రాజకీయాల్లో గెలుపోటములు సహజం..**
**-ప్రజా పక్షాన నిలబడి పోరాడుదాం**
**- బీఆర్ఎస్ శ్రేణులకు తాటి వెంకటేశ్వర్లు పిలుపు**





అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో కాసాని చంద్రమోహన్ నాగ శేష పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు హాజరై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

**–కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలపై విమర్శలు**

ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ధన బలం, అధికార బలం మరియు రౌడీయిజంతో అప్రజాస్వామికంగా వ్యవహరించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ వచ్చిన చోట్ల కూడా అనైతిక మార్గాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలు తిరగబడతారని ఆయన హెచ్చరించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో బీఆర్ఎస్ పార్టీ రెండు వార్డులను కైవసం చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, గెలుపొందిన కౌన్సిలర్లకు అభినందనలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి నిరాశ చెందకుండా నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

**–పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి అవసరం**

అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన బీఆర్ఎస్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఓటరుకు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు యువతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, రాబోయే రోజుల్లో కేసీఆర్



నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ పూర్వ వైభవం సాధిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్న బాబు, నియోజకవర్గ నాయకులు సున్నం నాగమణి, వగ్గేలా పూజ, భూక్య ప్రసాద్, కౌన్సిలర్లు కొల్లి రవి కిరణ్, భూక్య ఉదయ జ్యోతి పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ జెడ్పీటీసీలు జూపల్లి రమణారావు, అంకిత మల్లికార్జున రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్, సంకా ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, యూ.ఎస్ ప్రకాష్, ఆరేపల్లి గోవింద్, ఆరెపల్లి రాంబాబు, కొనకళ్ళ శ్రీనివాస్, చిక్కం గోపికృష్ణ, చెక్క మాధురి, సంకుల స్వరూపారాణి, ఏలేటి పార్వతి, రఘురాం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలలో సిబ్బంది కొరతతో రైతుల ఆవేదన

**-పదివేల పశువులకు ఒక అధికారి ఇద్దరు సిబ్బంది**
**- సబ్ సెంటర్‌కు తాళం.. చర్యలు శూన్యం!**




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని పశువైద్యశాలలో తీవ్ర సిబ్బంది కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మండలంలో సుమారు 10 వేలకుపైగా పశువులు ఉన్నప్పటికీ, మొత్తం ఆరుగురు సిబ్బందితోనే సేవలు కొనసాగుతున్నాయి. అందులో మండల హెడ్ క్వార్టర్‌లో ముగ్గురు మాత్రమే ఒక వైద్య అధికారి, ఆఫీస్ ఆఫీస్ సబార్డినేట్, వెటర్నరీ అసిస్టెంట్ పనిచేస్తుండటం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది.

**–నెల్లిపాక బంజర్ సబ్ సెంటర్‌కు తాళం**

నెల్లిపాక బంజర్‌లో పనిచేస్తున్న సబ్ సెంటర్ ఒకప్పుడు చుట్టుపక్కల గ్రామాలకు వైద్య సేవలు అందించేది. అయితే అక్కడి వైద్య అధికారి పదవీ విరమణ చేయడం, మరో ఒకరు బదిలీ కావడంతో సబ్ సెంటర్ పూర్తిగా మూతపడింది. ప్రస్తుతం ఆ భవనానికి తాళం వేసి ఉండటం రైతులకు సేవలు అందించడంలో విఫలమయ్యారు. 24 గ్రామ పంచాయతీలు 100 గ్రామాలు చర్యలు లేవు! మండల పరిధిలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు, సుమారు 100 గ్రామాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో సుమారు 3వేలు పాడి గేదెలు, ఆవులు 7 వేలు పైగా మేకలు, గొర్రెలు రైతులు ప్రధాన వృత్తిగా పశు పోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నెల్లిపాక బంజర్, తుమ్మలచెరువు, గొందిగూడెం , వెంకటాపురం,ఆనందపురం, గొల్లగూడెం, జగ్గారం, మల్లెలమడుగు, మొండికుంట ప్రాంతాల్లో అధిక సంఖ్యలో పశువులు ఉన్నప్పటికీ సరైన వెటర్నరీ సేవలు అందకపోవడంతో వేసవి, వర్షాకాలాల్లో సీజనల్ వ్యాధులతో వందల కొలది పశువులు అనారోగ్యంతో మరణిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పశువుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న ఈ మండలంలో పశువుల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన చర్యలు శూన్యంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సకాలంలో చికిత్స అందకపోవడం, అత్యవసర సేవలు లేకపోవడం రైతుల జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు వెంటనేస్పందించి నెల్లిపాక బంజర్ సబ్ సెంటర్‌ను తిరిగి ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ లైఫ్ స్టాక్ ఆఫీసర్, పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, వెటర్నరీ అసిస్టెంట్ నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చైర్మన్ వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపిన దండా బత్తుల నరేష్

**-పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన దండాబత్తుల నరేష్**



అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–అశ్వారావుపేట మండలం యువ నాయకులు దండా బత్తుల నరేష్ అశ్వారావుపేట చైర్ పర్సన్ జూపల్లి శశికళమ్మ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబులను మర్యాదపూర్వకంగా వారి గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి అశ్వారావుపేట అభివృద్ధికై ఎంతో తపిస్తున్న జూపల్లి రమేష్ బాబు దంపతులు చైర్మన్ వైస్ చైర్మన్‌గా ఉండటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, దాదాపు 30 సంవత్సరాల నుంచి తన అన్న జూపల్లి రమేష్ బాబు నిస్వార్థం తో ప్రజాసేవలో ఉన్నారని, ఎవరికి కష్టం వచ్చినా ముందుకు వచ్చేది జూపల్లి రమేష్ బాబు, ఇల్లేనని పేద ప్రజలు అభివృద్ధికి వారి ఇబ్బందులలో ముందుండి వారిని నడిపించే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన రమేష్ బాబు ప్రజాసేవలో అశ్వారావుపేట అభివృద్ధిలో మరింత కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు దండా బత్తుల నరేష్, దండా బత్తుల రమేష్, దండా బత్తుల సుబ్బారావు, బసవ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

**–సద్వినియోగం చేసుకోవాలని గురిజాల గోపి విజ్ఞప్తి**



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో మహిళల కోసం స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో తల్లి కీర్తి శేషులు గురజాల లక్ష్మీ జ్ఞాపకార్థం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు సరోజ తెలిపారు. నిష్ణాతులైన శిక్షకురాలితో మార్చి 8న ప్రారంభమయ్యే శిక్షణా కేంద్రానికి ఆసక్తి కలిగిన మహిళలు ఆధార్ కార్డు, ఫోటోతో సహా ఈనెల 25 నుంచి మార్చి 5 వ తేదీలోగా అంబేద్కర్ సెంటర్ లోని రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. నిరుపేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి నేటి సమాజంలో ముందుకు సాగాలనే ఆకాంక్షతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక నిరుపేద మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు నెలల అనంతరం సర్టిఫికెట్ అందించనున్నట్లు స్పష్టం చేశారు.



# ఇంటర్మీడియెట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా వ్యాప్తంగా 37 పరీక్షా కేంద్రాలు
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) - జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు సంబంధిత విభాగాధిపతులను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అనుభవం కలిగిన ఇన్విజిలేటర్లను నియమించాలని ఆదేశించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల నిల్వ, పంపిణీ, రవాణా ప్రక్రియలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేసి భద్రత మధ్య రవాణా నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల ప్రాంతంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సంబంధిత మూల్యాంకన కేంద్రాలకు పంపించేందుకు పోస్టల్ శాఖ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జవాబు పత్రాల సీలింగ్, భద్రతా తనిఖీలు, రవాణా ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో గమ్యస్థానాలకు చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష నిర్వహించు రోజుల్లో ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచనలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు కల్పించి, ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని సూచించారు.మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష రాయనున్న విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒక గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ఇంటర్మీడియెట్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, వైద్యశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, పోస్టల్ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందు పురపాలక చైర్మన్ గా దొడ్డ కిరణ్ మిత్ర... వైస్ చైర్మన్ గా పెండేల రాజు

- ప్రకటించిన ఆర్డిఓ మధు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోరం





ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-గత నాలుగు రోజులుగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరని ఉత్కంఠగా ఎదురుచూసిన పట్టణ ప్రజలకు మంగళవారం నాటి ప్రమాణ స్వీకార సమావేశం తో తెరపడింది. కొత్తగూడెం ఆర్డిఓ, రిటర్నింగ్ ఆఫీసర్ మధు సమక్షంలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్ గా దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ గా పెండేలా రాజు ను కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు. ఈసీ ఆదేశాల ప్రకారం తొలుత గెలుపొందిన 21 మంది కౌన్సిలర్లచే ఆర్డిఓ పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహించగా రెండవ వార్డు కౌన్సిలర్ కిరణ్ మిత్ర కావాలి 20 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులెత్తారు. అదేవిధంగా వైస్ చైర్మన్ పదవికి కూడా ఎన్నిక నిర్వహించగా 20 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు పెండేల రాజును ఎన్నుకున్నారు. దీంతో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠ కు తెరపడింది. మున్సిపాలిటీ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమాని ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడ్డ కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ లు ప్రజల్లో ఒకరిగా ఉంటూ సేవలందించాలని కోరారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొని పనిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని, వేకువ జామునే నిద్ర లేచి వార్డుల్లో పడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించాలని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తపరిచి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోడి.ఎస్.పి వెంకన్న బాబు, సిఐ తాటిపాముల సురేష్, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో దన్ సింగ్, కమిషనర్ ఎస్ గణేష్, మేనేజర్ అంకుషావలి, డి ఈ మురళి, ఏఈ , ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

-పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

-ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణి





దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి.. సాధించి 10 ఏండ్ల పాటు అభివృద్ధి పాదంలో రాష్ట్రాన్ని నడిపించి దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. 2ఏండ్ల తరువాత మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,దారా యుగంధర్,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,జలగం వాసు, చీకట్ రామారావు, రావుల శ్రీను,అబ్దుల్ జిన్నా,తుమ్మల లక్ష్మణ్ రావు,గాజుబోయిన ఎసుబాబు,తాటి పోతురాజు,సోడెం గంగరాజు,యూత్ అధ్యక్షులు మండవ సత్య,యార్లగడ్డ శ్రీను,కాసిని శ్రీను,మహేశ్,మద్దెల పుల్లారావు, నాగరాజు, ప్రసాద్, నరేంద్ర, రవి, రామకృష్ణ, రాజారావు,పసుమర్తి రాంబద్రం,వార్డ్ మెంబర్లు గోళ్ళ భవాని కృష్ణ యాదవ్,రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీ నారాయణ,ఏడుకొండలు,మీడియం సురేష్, పాయం ప్రవీణ్, కోర్స వెంకటేష్, మధు,ఇప్ప శేషాద్రి, భూక్యా రాజు, కిస్ట సత్తి,పానుగంటి లోకేష్, పోలారావు, తదితరులు పాల్గొన్నారు.

## సార్ వచ్చారు.. గెలిపించారు

-సత్తుపల్లి సమరంలో తుమ్మల 'మార్క్'

- ప్రచారంలో నింపిన 'జోష్'తోనే విజయం..

-మంత్రికి కౌన్సిలర్ల కృతజ్ఞతలు



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల కురుక్షేత్రంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడుగుపెట్టడమే ఆలస్యం.. రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మలుపు తిరిగాయని, పట్టు సడలుతున్న చోట పట్టు బిగించి, ప్రచార పర్వానికి తనదైన శైలిలో జోష్ నింపిన ఆయన రాకతోనే విజయం సాధ్యమైందని సత్తుపల్లి నూతన పాలకవర్గ సభ్యులు అన్నారు. మంగళవారం దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, ఇతర కౌన్సిలర్లు మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన ప్రచార సభలు, రోడ్డు షోలు కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయనీ,స్తబ్దుగా ఉన్న కేడర్ సైతం మంత్రి రాకతో ఒక్కసారిగా యాక్టివ్ అయ్యిందని, ప్రజల్లో ఉన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ ఆయన చేసిన ప్రసంగాలు ఓటర్ల నాడిని మార్చాయని కౌన్సిలర్లు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సార్.. మీరు ప్రచారానికి రావడం వల్లే మాలో ధైర్యం పెరిగింది. మీ మాటలు విన్నాక ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు అంటూ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.మంత్రి తుమ్మల రాకతో సత్తుపల్లిలో నెలకొన్న సానుకూల పవనాలే తమను గెలుపు తీరాలకు చేర్చాయని ఎమ్మెల్యే రాగమయి పేర్కొన్నారు. గెలిచిన అభ్యర్థులను సాదరంగా ఆహ్వానించిన మంత్రి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని హితబోధ చేశారు. సత్తుపల్లి అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# మహాశివరాత్రి వేళ సత్తుపల్లి డిపోకి వచ్చిన వచ్చిన ఆదాయం రూ 844428.

**– డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి నీలాద్రిలో కొలువున్న నీలాదీశ్వరుని ఆలయానికి 26 ప్రత్యేక బస్సులు నడపగా 844428 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల .లక్ష్మీనారాయణ తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా 15వ తేదీ ఉదయం నాలుగు గంటల నుండి 16వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం నడిపినట్లు ఆయన వివరించారు. తద్వారా ఈ పి కే 92.66, ఓ ఆర్ 142 వచ్చినట్లు ఆయన తెలిపారు. 9113 కిలోమీటర్లు ఆపరేట్ చేసినట్లు ఆయన వివరించారు. గత సంవత్సరం తో పోలిస్తే 26000 అదనంగా ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. మొత్తం ప్రయాణికులు 23,422 మంది ప్రయాణించగా వారిలో 14127 మంది మహాలక్ష్మి స్కీం ద్వారా ప్రయాణించిన మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 500 మంది ప్రయాణికులు అదనంగా తమ బస్సులలో ప్రయాణించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఆదరించిన ప్రయాణికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన సత్తుపల్లి మున్సిపల్ నూతన పాలకమండలి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంగళవారం నాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ ఎండి రియానా బేగం కమల్, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు తోపాటుగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన మిగతా కౌన్సిలర్లు మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వారిని ఘనంగా సన్మానించారు. ప్రజల మధ్య ఉంటూ వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని, త్రాగు నీరు పారిశుద్ధ్య పనులను నిరం తరం పర్యవేక్షించాలని, ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచే యాలని మంత్రి తుమ్మల నూతన పాలకవర్గాన్ని ఆదేశించారు. పదవిని బాధ్యతతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని మంత్రి తుమ్మల నూతన పాలకవర్గ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ని యోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72 వ జన్మదిన దినోత్సవం పురస్కరించుకొని కూసుమంచి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరవెల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ కృషి మరువలేనిదన్నారు. భవిష్యత్తు తరాలకు మార్గదర్శకుడిగా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడని కొనియాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన 10 సంవత్సరాల కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాలేదని, టిఆర్ఎస్ పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు ప్రజల హృదయాల్లో బీఆర్ఎస్ పార్టీ స్థిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి రాష్ట్రానికి ముందుకు నడిపించాలని ఆయన భగవంతున్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య,డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొక్కిరేణి వీరస్వామి,మళ్లీడి వెంకన్న,దామళ్ళ ఉపేందర్,నలగాటి నాగేశ్వరరావు,అర్వపల్లి రామకృష్ణ, వద్యా బాలకృష్ణ,తంగెళ్ళ బుచ్చిబాబు, రాయబారపు రమేష్, సంద్ర బజారు, కిషన్ నాయక్,కొమ్ము వెంకటే శ్వర్లు,శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు,తదితరులు పాల్గొన్నారు.



# పండుగలను మత సామరస్యంతో జరుపుకోవాలి

**– సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
రంజాన్, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో మత సామరస్యాన్ని కాపాడటానికి పోలీసు స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగ వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రార్థనల సమయంలో,శివాజీ జయంతి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని కమిటీ సభ్యులను, మత పెద్దలను కోరారు. శాంతి నెలకొల్పే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే శాంతిభద్రతలు సక్రమంగా ఉంటాయో అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, కమల్ పాషాకు శుభాకాంక్షలు

**తెలియజేసిన మున్సిపల్ సిబ్బంది**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మంగళవారం నాడు సత్తుపల్లి మున్సిపల్ నూతన చైర్మన్గా ఎన్నికైన ఎండి రిహానా బేగం కమల్ ను సత్తుపల్లి మున్సిపల్ సిబ్బంది మంగళవారం నాడు వారి గృహమునందు కలుసుకొని శాలవా కప్పి పుష్పగుచ్చం అందజేసి మున్సిపల్ చైర్మన్గా పదవి స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, కమల్ పాషా కు శుభాకాంక్షలు తెలియజేసిన

**జామే మసీద్ నవ జవాన్ కమిటీ**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మంగళవారం నాడు సత్తుపల్లి మున్సిపల్ నూతన చైర్మన్గా ఎన్నికైన ఎండి రిహానా బేగం కమల్ దంపతులను సత్తుపల్లి జామే మసిద్ నవ జవాన్ కమిటీ సభ్యులు మంగళవారం నాడు వారి గృహమునందు కలుసుకొని శాలవా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు జరిగే అమరజీవి కామ్రేడ్ గండ్లూరి నర్సబాయమ్మ గారి సంస్మరణ సభను జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
అమరజీవి గండ్లూరి కిషన్ రావు సతీమణి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు బాణాపురం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ గండ్లూరి నర్సబాయమ్మ గారి సంస్మరణ సభ ఈరోజు ఉదయం 10 గంటలకు ఖమ్మం మామిళ్లగూడెం గండ్లూరి సెంటర్లో వారి స్వగృహం వద్ద ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు సిపిఎం కమాండ్ డివిజన్ కార్యదర్శి వై విక్రం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ మరియు జిల్లా డివిజన్ నాయకులు పాల్గొంటారు కావున సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు గండ్లూరి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని సభా అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు

# ఘనంగా బిఆర్ఎస్ బాస్ జన్మదిన వేడుకలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నేత కోటగిరి సుధాకర్ బాబు ఇంటి వద్ద మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనతో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు ఆధ్వర్యంలో కేక్ ను కత్తిరించి మిఠాయిలు పంచి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ జీవితచరిత్ర సంబంధించిన డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. స్వరాష్ట్ర కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రం సాధించి ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నేత కెసిఆర్ అని కోటగిరి సుధాకర్ బాబు, పలువురు బిఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో చెక్కిలాల మోహన్‌రావు, చెక్కిలాల లక్ష్మణరావు, కోటగిరి సుధాకర్ బాబు, పెనుబల్లి సర్పంచ్ పాప, లగడపాటి శ్రీను, కొప్పుల గోవిందరావు, గోదా చెన్నారావు, కోమటి ప్రసాద్, మోరంపూడి మధు, నరుకుళ్ళ సత్యం, చింతనిప్పు శ్రీను, ఎస్.కె గౌస్, నీలాద్రి బాబు, పర్వ రామ కృష్ణ, మొగలిపువ్వు వెంకటేశ్వరరావు, కొల్లి గోపాలరావు, బెల్లంకొండ చలపతిరావు, తడికమళ్ళ శేఖర్, కర్నాటి సత్యనారాయణ, నల్లమోతుల వెంకటేశ్వరరావు, తన్నీరు కృష్ణ, వెంకీ మరకాల, పొట్లపల్లి ప్రసాద్, మరకాల చంటి, మల్లెల సతీష్, ప్రభాకర్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ జిల్లా నాయకులు వంకాయలపాటి లచ్చయ్య పార్టీ మండల కార్యదర్శి బోడ్డు వెంకట రామారావు ఆధ్వర్యంలో నాగులవంచ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులతో కలిసి కట్ చేశారు. అనంతరం నాయకులు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు.పదవులను తృణప్రాయంగా త్యజించి, ఆమరణ నిరాహార దీక్ష చేసి, చావు నోటి వరకు వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. 2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా సీతంపేట గ్రామానికి చెందిన



నిరుపేద బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న విద్యార్థినికి వంకాయలపాటి సీతయ్య సుగుణముల స్వచ్ఛంద సంస్థ ద్వారా పదివేల రూపాయలు వంకాయలపాటి సత్యనారాయణ ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ వైస్ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ వంకాయలపాటి సత్యనారాయణ బండి రామారావు గద్దం శ్రీను షేక్ షిలార్ సాహెబ్ తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు బొప్పారం సర్పంచ్ ఎస్.కె రహమతుల్లా నవీన్ మీరా సాహెబ్ పార్శగాని వీరబాబు వెంకట రాములు రామవరం మాజీ సర్పంచ్ కొండలరావు నాగినికొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ మాజీ ఎంపీటీసీ భగవాన్ నారపోగు నాగయ్య తునికిపాటి పూర్ణయ్య మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో కాయకల్ప కార్యక్రమం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం కాయకల్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా సిహెచ్సి పాల్వంచ వైద్య బృందం పెనుబల్లి సిహెచ్సి ని సందర్శించి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య విధానం, ఆసుపత్రి పరిశుభ్రత, పేషెంట్లకు అందుతున్న వైద్య సదుపాయాలన్న పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ఆసుపత్రి ప్రధాన వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, పారిశుద్య, 188 సిబ్బంది, అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి

**-మండల వ్యవసాయ అధికారి**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఖమ్మం రూరల్ మండలానికి గాను సీడ్ కం ఫెర్టీ డ్రిల్ (2), కల్టివేటర్/ఎంబి ప్లౌ /కేజ్ వీల్ (10), పవర్ వీడర్ (1) మొక్కజొన్న వొలిచే యంత్రం(1) (మేజ్ షెల్లర్ ) సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు సమర్పించగలరు. చిన్న, సన్నకారు ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు1) ఆధార్ కార్డు జిరాక్స్ 2) పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్3) ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ( ఆర్ సి ) – వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేయబడినది.4) అర్హత: లక్ష పైబడి ధర ఉన్న పరికరాలకు కనీసం ఎకరం వ్యవసాయ భూమి ఖచ్చితంగా ఉండవలెను. లక్ష లోపు ఉన్న పరికరాలకు ఉన్న ఎకరం లోపు ఉన్న దరఖాస్తు చేసుకోవచ్చు.3) రైతు యొక్క పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించగలరు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించగలరు.

# సాంబయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం కొమ్మినేపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చల్ల సాంబయ్య మంగళవారం నాడు అనారోగ్యంతో మరణించారు. వారి భౌతిక కాయానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకులహనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు, ఒక ఇంటి యజమాని కోల్పోవడం ఇంటి వాళ్లకు తీరని లోటుగా ఉంటుందని, మల్లి బాబు యాదవ్ విచారం వ్యక్తం చేశారు. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చల్ల సాంబయ్య మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ చివరి వరకు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగానే మరణించారని, వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్,చల్ల మల్లయ్య చల్ల నాగేశ్వరరావు, చల్ల పెద్ద మల్లయ్య, బండి నాగేశ్వరరావు, దేరంగుల తిరపయ్య, రామచంద్రు, మొగిలి శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం......

**-47 సంవత్సరాలుగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చింతకాని మండలం నేరడ గ్రామంలో ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాలస్థాయి కబడ్డీ క్రీడలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రింట్ మీడియా సభ్యులు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన అనంతరం కబడ్డీ క్రీడను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారు లను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని నేరడ గ్రామ లో గత 47 సంవత్సరాలుగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియా డుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు శారీరక, మానసిక, ఉల్లాసానికి తోడ్పడుతాయన్నారు ముఖ్యంగా యువత సన్మార్గంలో నడవాలనికోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు కార్యదర్శి చిట్టురు నరేష్ జర్నలిస్టులు అలవాల వెంకట నరసయ్య గార్లపాటి రమేష్ చావా అరుణ్ కుమార్ కాశిబోయిన రామారావు పెరిక నాగేశ్వరరావు తూము నరసింహారావు కార్యక్రమ నిర్వాహకులు గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ దూసరి గోపాలరావు దూసరి కళ్యాణ్ పెద్దలు దూసరి శ్రీరాములు గౌడ్ మట్ట సైదా గోగుల ఆది తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను సీజ్

## -జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట





ఖమ్మం (సూర్య బ్యూరో):

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను సీజ్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక తోలకాలు చేస్తే సీజ్ చెయ్యడంతో పాటు సంబందిత లారీ యాజమాన్యం, ఏజెంట్లపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున ఆంధ్ర నుండి సత్తుపల్లి ప్రాంతానికి అక్రమంగా తరలిస్తుండగా సత్తుపల్లి మండలం గంగారం సెంటర్ చెక్ పోస్ట్ వద్ద ఇసుక టిప్పర్, ట్రాక్టర్ ను సత్తుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్ కంచికచర్ల మండలం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న AP39wG5777AP39WF1888 నంబర్ గల రెండు లారీలను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ శివారులో స్థానిక తల్లాడ ఎస్ఐ కు వచ్చిన సమాచారం మేరకు రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అదేవిదంగా ఈరోజు తెల్లవారుజామున లారీ నెంబర్ ఏపీ 39 డబ్ల్యూపి 2998 గల ఇసుక టిప్పర్ ఆంధ్రప్రదేశ్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేంసూరు మండలంలో వెంకటాపురం గ్రామంలోకి ప్రవేశించగా సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్, స్థానిక పోలీసులు లారీని ఆపి వేంసూరు పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం







మల్కాపురం నుండి అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను బాణాపురం గ్రామం దగ్గర పట్టుకొని ముదిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్





తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పువ్వాడ అజయ్ కుమార్ గారి నాయకత్వంలో ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ గారి ఆదేశాల ప్రకారం ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతు ందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్ రావు పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, ఆరో డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి,23వ డివిజన్ కార్పొరేటర్ మాగబుల్, బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్ నాయక్, రఘునాధ పాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్, రఘునాధపాలెం మండల నాయకులు పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, నగర యువజన విభాగం త్రీ టౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి సకిన, మహిళా విభాగం నాయకురాలు కొల్లు పద్మ,బీసీ సెల్ నాయకులు వీరేంద్ర గౌడ్, యువజన విభాగం నాయకులు కొమ్ము విజేత,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం...

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాల భూ నిర్వాసిత రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం (సూర్య బ్యూరో):



సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం మంజూరు చేసి, భూనిర్వాసితుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ కు సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందించామని అన్నారు. సుబాబుల్ చెట్లకు అటవీ శాఖ చే అంచనాలు చేయించి, పరిహారం అందించామన్నారు. రైతుల కోరిక మేరకు అటవీశాఖ అధికారులచే మరోసారి పరిశీలనలు చేసి, సుబాబుల్ చెట్ల విషయమై తగు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్ గా తనకున్న అధికారాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేసినట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, పనులకు ఆటంకం కల్గించవద్దని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ కె. బాబూరావు, డిఇ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తాడిచెట్టు నుంచి పడి గాయపడిన గీత కార్మికుడు

## - అండగా నిలిచిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

సూర్య ,హెల్త్ మేజర్ న్యూస్




కామంచికల్లు గ్రామానికి చెందిన జలగం ఉపేందర్ అనే గీత కార్మికుడు తన వృత్తి నిమిత్తం తాడిచెట్టెక్కిన సమయంలో ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. చెట్టు ఎత్తు నుంచి కిందపడడంతో అతనికి తీవ్రమైన గాయాలు కాగా ,కుటుంబ సభ్యులు హుటాహుటిన సమీపంలోని జాగృత్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఎక్స్‌రే చేయగా ఉపేందర్‌కు పక్కటెముకలు పూర్తిగా విరిగినట్లు నిర్ధారణ అయింది. పరిస్థితి నీ గమనించి తక్షణ చికిత్స ప్రారంభించి అత్యవసర వైద్యం అందించారు. ఆసుపత్రిలో ఉన్నంత కాలం మెడికల్ బిల్లులు మినహా మిగతా చికిత్స సహాయ సహకారాలు అందిస్తానని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ భరోసా ఇచ్చారు. ఇదే విధంగా గతంలో చిన్నమండవ గ్రామానికి చెందిన సీహెచ్ సీతయ్య అనే గీత కార్మికుడు ఆసుపత్రిలో చేరినప్పుడు కూడా పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచిన సందర్భాన్ని పలువురు గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు కూడా ఉపేందర్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ హామీ ఇచ్చారు. గీత కార్మికులు తాడిచెట్లెక్కే వృత్తిలో ప్రతిరోజూ ప్రాణాల పణంగా పెట్టి పనిచేస్తుంటారు. అలాంటి సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటే వారికి అండగా నిలవడం సమాజ బాధ్యతగా భావిస్తు న్నామని డాక్టర్ రాజశేఖర్ గౌడ తెలిపారు ,పలు సందర్భాల్లో గాయ పడిన గీత కార్మికులకు పలు కుటుంబాలకు పేద గౌడ కులస్తులకు తనవంతుగా ఉటతాభక్తి సహాయం చేస్తున్న డాక్టర్ రాజశేఖర్ గౌడ్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# చింతపల్లికి సైబీరియా అతిథుల రాక

## - 'పెయింటెడ్ స్టార్క్' (ఎర్రకాళ్ల కొంగలు) పక్షుల సంరక్షణపై గ్రామస్తులకు విజ్ఞప్తి

**ఖమ్మం రూరల్ మేజర్ న్యూస్...**

ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని చింతపల్లి గ్రామానికి అరుదైన అతిథులు విచ్చేశారు. సుదూర సైబీరియా (రాఅఎవతీఱఖ) దేశం నుండి వేల మైళ్లు ప్రయాణించి 'పెయింటెడ్ స్టార్క్' (ఎర్రకాళ్ల కొంగలు) (Painted Stork) పక్షులు మళ్లీ చింతపల్లి పరిసరాల్లో దర్శనమిస్తున్నాయి.గత నాలుగు సంవత్సరాలుగా ఈ పక్షులు రాకపోవడంతో ఆందోళన చెందిన గ్రామస్తులు, ఇప్పుడు ఇవి మళ్లీ రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పక్షులు గ్రామంలోని చింత చెట్లు, సర్కారీ తుమ్మ చెట్లు మరియు వాటర్ ట్యాంక్ పరిసరాల్లో గూళ్లు కట్టుకుని ఆవాసం ఉంటున్నాయి.




**గ్రామస్తుల నమ్మకం - పర్యావరణ ప్రయోజనం:**

శుభసూచకం: ఈ సైబీరియా పక్షులు గ్రామానికి రావడం వల్ల మంచి వర్షాలు కురుస్తాయని, పంటలు సమృద్ధిగా పండి గ్రామం సుభిక్షంగా ఉంటుందని పెద్దల నమ్మకం.

**ప్రకృతి సమతుల్యత:** ఈ పక్షులు చేపలు, చిన్న జలచరాలను ఆహారంగా తీసుకుంటూ పర్యావరణ చక్రం (Ecological Balance) దెబ్బతినకుండా కాపాడతాయి.

**ప్రజలకు ముఖ్య సూచనలు (రక్షణ చర్యలు):**

ఖమ్మం రూరల్ మండల ప్రజలు మరియు పర్యాటకులు ఈ క్రింది నిబంధనలు పాటించి పక్షులను కాపాడాలని కోరుతున్నాము: భయపెట్టవద్దు: పక్షులపై రాళ్లు వేయడం, వాటిని గూళ్ల నుండి తరిమే ప్రయత్నం చేయడం చట్టరీత్యా నేరం.నిశ్శబ్దం పాటించండి: గూళ్ల దగ్గర సెల్ఫీలు దిగడం, గట్టిగా అరవడం లేదా శబ్ద కాలుష్యం చేయకండి. ముఖ్యంగా బ్లాస్టింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలి.చెట్లను నరకకండి: పక్షులు ఆవాసం ఉంటున్న చెట్లను లేదా కొమ్మలను ఎట్టి పరిస్థితుల్లోనూ విరగ్గొట్టకూడదు.అప్రమత్తత : ఎక్కడైనా పక్షుల గుడ్లు కింద పడినా లేదా గాయపడిన పక్షులు కనిపించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలి.వేల మైళ్ల దూరం నుండి మన గ్రామానికి వచ్చిన ఈ సైబీరియా పక్షులను కంటికి రెప్పలా కాపాడుకోవడం చింతపల్లి గ్రామస్తులందరి బాధ్యత.అలాగే జిల్లా అటవీ అధికారి (DFO) శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, IFS గారు ప్రజలు ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని, వలస పక్షులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



అటవీశాఖ ఖమ్మం డివిజన్ అధికారి గా సిహెచ్. కృష్ణప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి మొక్కను అందించారు.

# ఇసుక లారీలతో ఇబ్బందులు తొలగించండి

**-పంట పొలాలకు వెళ్లేందుకు కూడా వీలులేకుండా ఉంది**

**-అధికారులకు గ్రామస్తుల వినతి**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**



ఇసుక లారీలతో పడుతున్న ఇబ్బందులను తొలగించాలని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామస్తులు,రైతులు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, రెవిన్యూ కార్యాలయం సిబ్బందికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నిత్యం కొన్ని వందల లారీలు తమ గ్రామం పక్కనుంచి పోవడంతో పెద్ద ఎత్తున దుమ్ము ఇళ్లపై ఎగసిపడుతూ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇసుక లారీలు పూర్తిగా తమ పంట పొలాలకు సంబంధించిన రహదారిని వాడుకుంటూ రైతులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని కమలాపురం గ్రామస్తులు, రైతులు అధికారులకు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తమ పంట పొలాల రహదారిని పూర్తిగా ఇసుక కాంట్రాక్టర్లు తమ ఇసుక లారీలతో రోడ్డు మొత్తాన్ని మూసివేస్తూ కనీసం రైతు పంట పొలం వద్దకు వెళ్లాలంటే భయపడే విధంగా రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం లారీలతో రహదారి పూర్తిగా నిండిపోతూ భారీ గుంతలు ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పంట పొలాలకు సంబంధించిన రహదారిని పూర్తిగా లారీలు నిలుపుదల చేస్తూ లారీ డ్రైవర్లు క్లీనర్లు మద్యం సేవిస్తూ ఆ మద్యం సీసాలను పంట పొలాలపై పగలగొడుతూ రైతులను ఇబ్బంది చేస్తున్నారని పంట పొలాలకు వెళ్లిన వారికి గాజు పెంకులు కుచ్చుకునే విధంగా ప్రమాదకరంగా ఉన్నాయని ఈ విషయాలను మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,రెవిన్యూ అధికారులు పరిశీలించి గ్రామస్తులకు గ్రామ రైతులకు తగు న్యాయం చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రావులపల్లి రామమూర్తి, నర్రా దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు, ప్రసాద్, రఘు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కోకో కోలా కంపెనీ అధికారులు

**-ఘన స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమే త శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని మంగళవారం కోకో కోల కంపెనీ అధికారులు సంద ర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ చైర్మన్ మల్లెల నరసిం హారావు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని, అభిషే కాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు కప్పి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. వారు ఆలయ ప్రాంగణంలో ఉన్న విగ్రహమూర్తులను దర్శించి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోకో కోల కంపెనీ ఆర్ఎస్ఎం రాంకుమార్, ఏఎస్ఎం కుమార్ స్వామి, ఎగ్జిక్యూటివ్స్ అధికారులు శివ రామకృష్ణ, సత్య ప్రసాద్, పాలకమండలి సభ్యులు రుంజా బుచ్చమ్మ, నల్లబెల్లి వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# శివాలయ హుండీ ఆదాయ లెక్కింపు....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవ సిఎఫ్ఓ నారాయణ చారి పర్యవేక్షణలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు సమక్షంలో మంగళవారం హుండీ ఆదాయ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ మాట్లాడుతూ హుండీ ద్వారా రూ 4 లక్షల 7 వేల 920 లు వచ్చిందని, గత సంవత్సరం కంటే సుమారు రూ 70 వేలు అధికంగా వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, ఆలయ పాలకమండలి సభ్యులు కేసరి కృష్ణ, రుంజా బుచ్చమ్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ ఉడతనేని రామారావు, నరసింహులు, సంపత్, మధు, ఆలయ అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ, సాయి శర్మ ,మహిళా భక్తులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నాయకులు నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సున్నం లలిత హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆదేశానుసారం, మాజీ ఎంపీటీసీ ఆయిలూరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేష కృషి చేసిన పోరాట యోధుడు కేసీఆర్ అని, ఆయనకి హరిహరుల ఆశీస్సులుతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంట్లం సర్పంచ్ కారం శివ, ఉప సర్పంచ్ తేజావత్ వస్త్రం, మాజీ సర్పంచ్ సున్నం చిరంజీవి, సీనియర్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు భూపతి నరసింహారావు, అచ్చన రామకృష్ణ, పర్సా మాధవ, లాకావత్ వెంకటేశ్వర్లు, సున్నం వెంకట్, పానుగంటి రాఘవులు, చల్లా రాంబాబు, పెద్దగౌండ్ల పుల్లారావు, వడ్డేపల్లి వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, బిఆర్ఎస్ యూత్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, కమల్ పాషాకు శుభాకాంక్షలు తెలియజేసిన

**మార్కెట్ మసీద్ నవ జవాన్ కమిటీ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మంగళవారం నాడు సత్తుపల్లి మున్సిపల్ నూతన చైర్మన్గా ఎన్నికైన ఎండి రిహానా బేగం కమల్ దంపతులను సత్తుపల్లి మార్కెట్ మసిద్ నవ జవాన్ కమిటీ సభ్యులు మంగళవారం నాడు వారి గృహ మునందు కలుసుకొని శాలువ కప్పి పుష్పగుంచం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలి

- గీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి.
- నిరాహార దీక్ష సమయం: ఉ. 10 గం.ల నుండి.
-స్థలం: ఇందిరా పార్క్ వద్ద. హైదరాబాద్.
-కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం దీక్ష

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కలుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం ఫిబ్రవరి 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుంది. ఈ దీక్ష కార్యక్రమంలో రాష్ట్రంలోని గీత కార్మికులందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.రాష్ట్ర బడ్జెట్లో మనకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుంది. గత సంవత్సరం మనకు బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు. అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత



కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని, ఎక్సిగ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు. ఇది పెంచకపోగా ఇవ్వాల్సిన ఎక్సిగ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు. 850 మందికి 14 కోట్లు ఇవ్వాల్సి ఉంది.ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి గారికి మరియు అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాము. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు కూడా చేశాము. 2025 నవంబర్ 28వ తేదీన వేలాదిమంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం అయినా ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచి మన హక్కులు సాధించేందుకు రాష్ట్ర నాయకత్వం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుంది. ఈ కార్యక్రమంలో మీరందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# ట్రాక్టర్లను దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసిన చింతకాని పోలీసులు....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



చింతకాని మండలంలో గత ఏడాది ఆగస్టు నెలలో ప్రొద్దుటూరు గ్రామంలో ఇంటిముందు రోడ్డుపై పెట్టిన రెండు ట్రాక్టర్ ట్రక్కులను, కొనిజెర్ల మండలం,పెద్ద మునగాల గ్రామానికి చెందిన మరొక ట్రాక్టర్ ట్రక్కును మొత్తం మూడు ట్రాక్టర్ ట్రక్కులను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని చింతకాని,కొనిజెర్ల పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. కేసు విచారణ జరిపిన పోలీసులకు అంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం, దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన చింతల నరేంద్ర గా మరియు అదే గ్రామానికి చెందిన మువ్వల ఉదయ్ కిరణ్ గా గుర్తించామని తెలిపారు. గతంలో చింతల నరేంద్ర అనే నిందుతుడి నుండి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్ ట్రక్కులను పోలీసు రికవరీ చేసినట్లు తెలిపారు. ఈరోజు కొనిజెర్ల మండలం,పెద్ద మునగాల గ్రామానికి చెందిన మరొక ట్రాక్టర్ ట్రక్కును మువ్వల ఉదయ్ కిరణ్ ఈరోజు ఉదయం నామవరం క్రాస్ రోడ్డు నందు వాహనాల తనిఖీలలో పోలీసుకి దొరికగా ట్రక్కును రికవరీ చేసి ముద్దాయిని రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టు కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇట్టి మూడు ట్రక్కుల విలువ 690000 ఉంటుందని అన్నారు. ట్రాక్టర్ ట్రక్కుల దొంగలను పట్టుకొని రికవరి చేసిన ఎస్సై వీరేందర్ ని మరియు సిబ్బందిని వైరా సిఐ వై వి ప్రసాద్, వైరా ఏసిపి ఎస్.సారంగపాణి అభినందించారు.

# కల్లూరులో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**-సండ్ర నాయకత్వం లో కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి, రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 17 :**

పట్టణ కేంద్రంలోని మెయిన్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ యోధుడు, రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ (కల్వకుంట్ల చంద్రశేఖర రావు) జన్మదిన వేడుకలను సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసి అంగరంగ వైభవంగా జరుపుకున్నారుఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కే సీ ఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు , జరిగిన అభివృద్ధి దేశానికే దిక్సూచిగా నిలిచాయాని కొనియాడారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్న విధానాలకు ప్రజలు వ్యత్యాసం ఇప్పటికే గ్రహించారని, రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వం లో ప్రభుత్వ ఏర్పాటు తథ్యం అనివారు ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య సారధ్యంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ గా నిలిచాయని అన్నారు. నిన్న మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సైనికులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని అభినందించారు ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఎవ్వరు కృంగిపో వద్దని అన్నారు రాబోవు అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ కేడర్ మరింత శక్తిని కూడగట్టుకుని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ సీనియర్ డిఆర్ఎస్



పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత 18 వ వార్డు పుర కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, 17వ వార్డు పుర యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్ 12వ వార్డు పుర కౌన్సిలర్ ఎండి ఇస్మా యిల్ మహిళా కౌన్సిలర్లు సయ్యద్ రేష్మ ఇంతియాజ్ దార్ల లక్ష్మీనరసింహారావు కాటంనేని వెంకటేశ్వరరావు కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ కొరకొప్పు ప్రసాద్ మోర్తాల పిచ్చిరెడ్డి కల్లూరు పట్టణ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని జై కెసిఆర్, జై కెటిఆర్, జై సండ్ర నినాదాలు చేస్తూ కెసిఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు

# గ్రామాలలోని ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

**- ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 17 ఊసింగరేణి మండల పరిధిలోనే గ్రామ పంచాయతీలలో గ్రామంలోని ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలను ఆయన తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలలో గల డంపింగ్ యార్డులు, పల్లె ప్రకఅతి వనాలను ఆయన పరిశీలించారు. అప్పాయిగూడెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఫోన్లో కోరారు. నిర్మాణ సమయంలో క్యూరింగ్ చేయాలని, భవనిర్మాణ పనులు పటిష్టంగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఎంపీవో సూచించారు. ఈసందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ 41 గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. నూరు శాతం పన్నులు వసూళ్లు చేయటం ద్వారా జిల్లాలో సింగరేణి మండలాన్ని ప్రధమ స్థానంలో ఉండేలా కార్యదర్శులు, సిబ్బంది కఅషి చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం, దుర్వినియోగం చేసినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సింగరేణి గ్రామం నివాసి అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 17ఊ సింగరేణి గ్రామంలోని అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొమ్ము సత్యనారాయణ(58) మంగళవారం మృతి చెందాడు.కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించటంతో మృతి చెందాడు. మృతదేహాన్ని అంబేద్కర్ యువజన సంగం నాయకులు. వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు ఆర్పించారు. నివాళ్లు ఆర్పించిన వారిలో అంబేదర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఆదెర్ల రాములు, వివిధ పార్టీలనాయకులు అజ్మీర బిచ్చానాయక్, ఆదెర్ల అంజయ్య, పాల వెంకటేశ్వర్లు, పేర్ని వెంకటేశ్వర్లు, డొంకెన రవీందర్, జడల కళ్యాన్, సోమందుల నాగరాజు తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా పెడకంటి రామకృష్ణ మాధురి దంపతుల వివాహోత్సవ వేడుకలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 17 :**



పట్టణంలో గల ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత పుర 18వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ మాధురి దంపతుల వివాహోత్సవ వేడుకలను తన స్నేహితులు బంధు మిత్రులు పట్టణంలో గల తన నివాస గృహంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అనంతరం భారీ కేకును కట్ చేసి స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం పెడకంటి మాట్లాడుతూ నా వివాహోత్సవవేడుకలు ఇంత అంగరంగ వైభవంగా జరుపుకున్న నా స్నేహితులకు నా బంధుమిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్ రాచమల్ల నాగేశ్వరరావు పోట్రు కిరణ్ కుమార్ ప్రముఖ ప్రతాప్ మీసేవ అధినేత లక్ష్మారెడ్డి కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ ప్రముఖ టెక్నో అధినేత నాగిరెడ్డి మోర్తాల పిచ్చిరెడ్డి గుర్రపు శ్రీను చారు గుండ్ల కిరణ్ సందీప్ పెడకంటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**-తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి**
**-అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**
**-అవసరమైతే వాటర్ ట్యాంకర్లను వినియోగించండి**
**-సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాయం ఆదేశాలు**



మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పినపాక నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ , మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు మున్సిపాలిటీ కమిషనర్ పాల్గొన్నారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు,కరకగూడెం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.సమగ్ర నీటి సరఫరా ప్రణాళిక, పైప్‌లైన్ల ద్వారా సరఫరాతో పాటు అవసరమైతే వాటర్ ట్యాంకర్లు, గ్రామీణ ప్రాంతాల్లో హ్యాండ్‌పంపుల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.వచ్చే ఎండాకాలంలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.సాంకేతిక సమస్యల తక్షణ పరిష్కారం, పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ల లోపాలు, ఓవర్ హెడ్ ట్యాంకుల మరమ్మతులు,వాల్వుల సమస్యలు,పనిచేయని బోర్ పంపులు, హ్యాండ్‌పంపుల దెబ్బతినడం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.నిధుల భరోసా మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాల వివరాలు ఇవ్వాలన్నారు. అవసరమైన నిధులు తెప్పించే బాధ్యత తనదని...ప్రజలకు మంచి నీరు అందించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. నిధుల కొరత పేరుతో పనులు ఆగిపోకూడదని హెచ్చరించారు.నెలవారీ మెయింటెనెన్స్ పద్ధతి, నీటి ట్యాంకులు, బోర్లు, మినీ వాటర్ సప్లై స్కీమ్స్, మిషన్ భగీరథ పైప్‌లైన్లను ప్రతి నెలా సాంకేతికంగా తనిఖీ చేసి మెయింటెనెన్స్ రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు.

-క్షేత్రస్థాయి అప్రమత్తత..

వచ్చే మూడు, నాలుగు నెలలు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమస్యలకు వెంటనే స్పందించాలని ఆదేశించారు. శాఖల సమన్వయం అవసరమని ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ మరియు మున్సిపాలిటీ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందించాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని.. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.



## స్వచ్ఛ మిత్ర స్కావెంజర్లకు నిర్దిష్ట వేతనంగా చేసి సొంత ఎకౌంట్లో జమ చేయాలి

-సిఐటియు మండల కన్వీనర్ కొమరం కాంతారావు

కరకగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛమిత్ర స్కావెంజర్లకు నిర్దిష్టంగా వేతనం ఫైనల్ చేసి స్వంత అకౌంట్లో జమ చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్వచ్ఛ మిత్ర స్కావెంజర్ల జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి పాఠశాలలో పరిశుభ్రత కోసం స్వచ్ఛమిత్ర స్కావెంజర్స్ ను ఏర్పాటు చేశారు తప్ప వారికి ఇస్తుంది నిర్దిష్ట వేతనమో లేక గౌరవ వేతనమో అనేది అర్థం కావడం లేదన్నారు. ప్రతినెల ప్రభుత్వం పాఠశాలలకు కేటాయిస్తున్న డబ్బులతో మెయింటెనెన్స్ కే సగం డబ్బులు తీసుకుంటూ ఉంటే స్కావెంజర్లకు ఇచ్చేది సగం మాత్రమేనన్నారు. వారికి కుటుంబ పోషణ భారంగానే ఉండే పరిస్థితి ఉందని ఉదయం నుంచి సాయంత్రం వరకు స్కూల్లో ఉండి పనిచేస్తే రోజుకు రూ 100 లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంఈఓ మంజులకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ మిత్ర స్కావెంజర్లు నిరోషా, సుశీల, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టేకులపల్లి కేసీఆర్ జన్మదిన వేడుకలు



టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్)-మండల కేంద్రమైన టేకులపల్లి లోబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి, గోలియా తండా, చుక్కాలబోడు, సర్పంచులు బోడ బాలు నాయక్, లాకవత్ నాక, బానోత్ రామ , అప్పారావు, ఆమడ రేణుక, భూక్యా దళ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డెవలప్ మెంట్ శిక్షణ తరగతులకు పాతూరు పంచాయతీ ఎంపిక

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ పంచాయతీరాజ్ శిక్షణ తరగతులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి నాలుగు మండలాల పలు పంచాయతీ ఎంపికలో భాగంగా మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతమై అతి చిన్న పంచాయతీ ఆళ్లపల్లి మండల పరిధిలోని పాతూరు గ్రామపంచాయతీ ఎంపిక పట్ల పాలకవర్గ సభ్యురాలు సర్పంచ్ ఈసం రుక్మిణి హైదరాబాద్ శిక్షణ తరగతులకు హాజరయ్యామని సూర్య ప్రతినిధితో మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## బస్తీ దవాఖానాలను పరిశీలించిన జిల్లా వైద్య శాఖాధికారి



ఇల్లందు రూరల్,సూర్య(మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఇల్లందు పట్టణంలోని పల్లెదవాఖాన సబ్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఆరోగ్య సూచికలను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం యూఎఫ్‌డబ్ల్యూసీ ఇల్లందు మరియు రొంపేడు, కొమరారం, గుండాల, సులహానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ)కు చెందిన ఎంపీహెచ్ఏ (ఎఫ్)లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా,ఎన్‌సీడీ (ఎన్ సి డి) స్క్రీనింగ్ నవీకరణలు అనీమియా ముక్త భారత్ కార్యక్రమం సమర్థ అమలు సమతుల్య ఆహారం ప్రాముఖ్యత“ఈట్ రైట్- డ్రింక్ రైట్” పై అవగాహన అన్ని ఆరోగ్య కార్యక్రమాల సూచికల్లో పురోగతి సాధన వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మధువారన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, మోహన్ డిపి, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పదవి సిపిఐ కైవసం

### -సంబరాలు చేసుకున్న గుండాల సిపిఐ పార్టీ మండల శ్రేణులు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల లో కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రజలు కమ్యూనిస్ట్ పార్టీ కి బ్రహ్మ రథం పట్టారు.కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పదవిని ప్రజా సమస్యల పరిస్కారం పోరాడే కమ్యూనిస్టు నాయకులు కార్పొరేటర్లుగా మేయర్ ఎన్నుకున్నందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గుండాల మండల సమితి పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజల్లో ఉండుకుంటూ ప్రజాస్వామ్య బద్ధంగా పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలకు మరింత చేరువుగా పనిచేసే విధంగా ఆశీర్వదించిన కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ప్రజలకు మేధావులకు విప్లవ శుభాభినందనలు తెలియజేశారు. అధికార పార్టీలతో సంబంధం లేకుండా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వైపు ప్రజా నాయకుల్ని మంచి రాజకీయ లక్ష్యాల వైపు మరింత ముమ్మరంగా నడిపేందుకు కృషిచేసిన అందరికీ వందనాలు తెలుపుతు కొత్తగూడెం మేయర్ పదవిని పొందిన ఆనంద ఉత్సవాలలో జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పార్టీ శ్రేణుల ఆనందోత్సవాలు జరగటం అందులో భాగంగానే గుండాల మండలం లో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగిందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, గడ్డం శ్రీనివాస్, ఎస్కే సాహెబ్, ఎస్ కే షాహిద్, హరీష్, విక్రమ్, షబ్బీర్, లక్ష్మణ్, రమేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు





**–కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపిన యల్లంకి సత్యనారాయణ,లకావత్ గిరిబాబు**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్ర ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గం నాయకులు లకావత్ గిరిబాబు హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కేక్ ను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో యల్లంకి సత్యనారాయణ,లకావత్ గిరిబాబు కత్తిరించి కెసిఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్లు శాంతియుత మార్గంలో అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేశారని, ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా కెసిఆర్ కృషి చేశారని కొనియాడారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపి పలు రాష్ట్రాలకు ఆదర్శవంతంగా ఉంచారని గిరిబాబు పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని లకావత్ గిరిబాబు ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు,యదలపల్లి వీరభద్రం, మూడు చిట్టిబాబు, మాజీ వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, మహిళా నాయకురాలు ధరావత్ దేవిక, ఉప సర్పంచులు బాదావత్ నరేష్, బత్తుల అశోక్, రెడ్డిబోయిన రాము, తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు రామారావు, బుడిపుడి ప్రతాప్, తాళ్లూరి నవీన్, రాయపాటి వెంకటేశ్వర్లు, మార్కాపురి నరసింహారావు, చెంగల నరసింహారావు, ఇల్లంగి తిరుపతి, లకావత్ హేమ్లు, బోడా భోజ్యా, మాచినేని శేషగిరిరావు, పోగుల నాగభూషణం, బోడా దేవా, బానోత్ బిక్కు, చందర్, కిన్నెర నరసింహారావు, బానోత్ హరిలాల్, మోహన్, హనుమంతరావు, కుంజా రవికుమార్, దొడ్డ చలపతి, ఈసం వెంకటేశ్వర్లు, బచ్చల వంశీ, ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సంధ్య అధ్యక్షతన మొండికుంటలో గ్రామసభ






అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ మరి సంధ్య అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, ప్రాథమిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం ప్రధాన అజెండాగా ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ శాఖల అధికారులు హాజరై తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను గ్రామస్తులకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గ్రామంలో విద్యుత్ వీధిదీపాల ఏర్పాటు సైడ్ డ్రైనేజీల నిర్మాణం,అంతర్గత రోడ్ల అభివృద్ధి,బిజీ కొత్తూరు ప్రాంతంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న గృహాలకు దుమ్ము దూళి చేరకుండా ట్యాంకర్ ద్వారా రోడ్లపై నీరు చల్లడం నూతనగృహాలకు అవసరమైన ఇంటి పన్నులు ఇవ్వాలని,త్రాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని చర్చించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగానే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివారెడ్డి, వార్డు సభ్యులు తోట చైతన్య, రావిడి సాంబార్ రెడ్డి, మూతి రమణి, రామగిరి చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఏపీఓ సీతారామయ్య, ఐసీడీఎస్, హెల్త్ శాఖ సిబ్బంది, పంచాయతీ ప్రజలకు శాఖల అధికారులు కొల్లు మంగమ్మ, వాకిటి సిద్దార్థ రెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి , మాజీ ఎంపిటిసి కంటం నరేష్ గ్రామ పెద్దలు, కొండ బత్తుల ఉపేందర్, కమటం వెంకటేశ్వరరావు, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓసిలో పర్యటించిన డైరెక్టర్(పి. పి)



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):**
సింగరేణి డైరెక్టర్ (పి. పి.) కే వెంకటేశ్వర్లు మంగళవారం ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఓసిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కే.ఓ.సి. వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ (పి.పి) కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకము కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కే.ఓ.సి. పీఓ గోవింద రావు, మేనేజర్ శ్రీనివాస రావు, క్వాలిటీ మేనేజర్ రామదాసు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 25 నుండి జర్నలిస్ట్ కప్



**–టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే పాయంను ఆహ్వానించిన పినపాక ప్రెస్ క్లబ్**

మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)– పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి జరగనున్న జర్నలిస్ట్ కప్ -- 2026 క్రికెట్ టోర్నమెంట్ కు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు టోర్నీ ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. ఈ టోర్నమెంట్ జర్నలిస్టులు,అన్ని శాఖల అధికారుల మధ్య స్నేహభావం, క్రీడాస్ఫూర్తి మరియు ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో స్నేహ పూర్వక టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, సనప భరత్, కట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియాకు ఏజెన్సీ గ్రామీణ క్రీడాకారుడు ఎంపిక



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఈనెల 23న రాజస్థాన్ లో జరగనున్న ఖేలో ఇండియా ట్రైబల్ మీట్ ఫుట్ బాల్ క్రీడలకు ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన యువకుడు ఎంపికయ్యాడు. ఈనెల 7,8 తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఫుట్ బాల్ క్రీడలో రామంజి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తునికిబండల గ్రామానికి చెందిన ఈసం అరుణ్ కుమార్ అనే యువకుడు ప్రతిభ కనపరిచి తెలంగాణ రాష్ట్రం తరఫున ఆడనున్నారు. ఈనెల 23 నుండి 27 తేది ఐదు రోజులపాటు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, గుజరాత్,మధ్యప్రదేశ్ నాలుగు జట్ల మధ్య జరగనున్న ఫుట్ బాల్ క్రీడలలో పాల్గొననున్నారు.

# పుస్తక ప్రియుల పాదయాత్ర విజయవంతం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–టేకులపల్లిలో పుస్తక పఠనం పై ఆసక్తి పెంపొందించుటకై, టేకులపల్లి గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పుస్తక ప్రియుల పాదయాత్ర విజయవంతం కావడం సంతోషకరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అభిప్రాయపడ్డారు. మంగళవారం టేకులపల్లి లోజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోనివిద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని, మండలం అధికారులు, మేధావులు,ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పుస్తక ప్రియులు చాగంటి .కృష్ణమూర్తి మాట్లాడుతూ తనకు గ్రంథాలయమునకు 50 సంవత్సరాలు అనుబంధం ఉందన్నారు.మండలంలోని ప్రజలు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథా పాలకుడు. ఆర్ .నాగన్న, గ్రాడ్యుయేట్ స్కూల్ ప్రిన్సిపల్ బొడ్డుపల్లి. బ్రహ్మాచారి,మోహన్, బసవమ్మ , గ్రంథ పాలకుడు బాబురావు , శంకర్ ,మాంటిసోరి యజమాన్యం పాల్గొన్నారు.

# దశదినకర్మలకు బియ్యం నూనె పప్పు వితరణ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో మందపురి శ్యాము ఇటీవల మృతి చెందాడు. అతని దశదిన కర్మలకు సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) ఆధ్వర్యంలో భార్య సత్యవతి, కొడుకు రాహుల్, కూతురు సంధ్య, తల్లి వీరలక్ష్మి సమక్షంలో కింటా 50 కేజీల బియ్యం, నూనె డబ్బా, 6 కేజీల కందిపప్పును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు పూనెం రంగన్న, సర్పంచ్ జర్పుల కిషన్, బిఆర్ఎస్ నాయకులు అటికం నాగేశ్వరరావు, అటికం శేఖర్, యనగంటి లాజర్, యనగంటి చిరంజీవి, అటికం రమేష్, ఇస్లావతు రాందాస్, బన్సీ, మళోతు శ్రీను, రాములు, నవీన్, మందపురి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వ శిఖరం... స్వరాష్ట్ర సాధకుడు..కెసిఆర్

**–56 58 డివిజన్లో ఘనంగా జన్మదిన వేడుకలు**

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆదేశానుసారము మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు రేగాకాంతరావు నాయకత్వంలో 56,58 డివిజన్లో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను మంగళవారంకేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, అంబుల వేణు, టిఆర్ఎస్ నాయకులు వేమూరి శివ లు మాట్లాడారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన జాతిపిత తెలంగాణ ప్రజల కోసం స్వయంగా ఒక పార్టీ స్థాపించి మహాద్భుతమైన రూపంలో ఉద్యమాన్ని నడిపి అసాధ్యం అనుకున్న తెలంగాణ సుసాధ్యం చేసి బాపు కెసిఆర్ తెలంగాణను సాధించారన్నారు.చరిత్రలో చాలామంది ఉంటారని చరిత్ర పుటల్లో కేసిఆర్ అని తెలిపారు.అందరి ప్రార్ధనలతో దేవుడు ఆశీస్సులతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. నేడు ఒక నాయకుడు పుట్టినరోజు కాదు ఉద్యమం పుట్టినరోజని, నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రుక్మాంగధర్ బండారి, అంబుల వేణు, బి.ఆర్.ఎస్ నాయకులు ఏమునూరి శివకృష్ణ, రాజు, తిరుపతి, సామంతుల నగేష్, శ్రీశైలం గట్టువేణు, మామిడి శీను, శ్రీకాంత్, పవన్, నరేష్, గుత్తికొండ మోహన్, కబాలి శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలోనే పోస్టింగ్ ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోండి

**– గుర్తింపు సంఘాన్ని కోరిన బదిలీ వర్కర్ లు**
**–ఏఐటీయూసీకి బదిలీ వర్కర్ల వినతి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–కారుణ్య నియామకాల ద్వారా ఎంపికై, శిక్షణ పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లకు స్థానిక కొత్తగూడెం ఏరియాలోనే పోస్టింగ్ ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కార్మిక సంఘం నేతలను బాధితులు కోరారు. మంగళవారం కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కుటుంబాలకు దూరమై ఇబ్బందులు మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లల కోటాలో ఉద్యోగాలు పొందిన తాము, ప్రస్తుతం గోదావరిఖని, భూపాలపల్లి, బెల్లంపల్లి వంటి సుదూర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న వృద్ధాప్య తల్లిదండ్రులను చూసుకోవడం తమకు సాధ్యపడటం లేదని, అటు కుటుంబానికి దూరమై, ఇటు విధులకు హాజరు కావడానికి కుటుంబ సహకారం లేక నానా అవస్థలు పడుతున్నామని వివరించారు. మానవతా దృక్పథంతో యాజమాన్యంతో చర్చించి తమకు కొత్తగూడెం ఏరియాలోనే పోస్టింగ్ వచ్చేలా చూడాలని కోరారు.

**–సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం**

ఈ సందర్భంగా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ రాజ్ మాట్లాడుతూ సింగరేణికి సుదీర్ఘకాలం సేవలు అందించిన కార్మికుల పిల్లల సమస్య న్యాయమైనదని పేర్కొన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికుల ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా, వారి పిల్లలకు స్థానిక ఏరియాల్లోనే పోస్టింగ్ ఇచ్చేలా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, నాయకులు హుమాయూన్, మండల రాజు, బండారి మల్లయ్య, పెద్ద సంఖ్యలో బదిలీ వర్కర్లు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**–ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు**



మణుగూరు రూరల్,సూర్య(మేజర్ న్యూస్)– మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధిపథాన పయనింపజేసిన కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుతూ మంగళ వారం సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, జిల్లాలోని అన్ని దేవాలయాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ గా విజయ్



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేటీఆర్ సేన జిల్లా ఇంచార్జ్ గా టేకులపల్లి మండలం కొత్తతండా పీ పంచాయతీకి చెందిన జాటోత్ విజయ్ కుమార్ మంగళవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ తనకు జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చినందుకు దన్యవాదలు తెలిపారు. రానున్న రోజున్న బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, మూడేళ్ళలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకిని గ్రామాల్లో బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం వితరణ

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల ఎంపీపీఎస్ పాఠశాలకు 1990–19994 ఒకటి నుండి 5వ తరగతి, 1998– 1999 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం సౌండ్ సిస్టం పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తవిడిశెట్టి రాంబాబు, వాంకుడోత్ భీకోజి, ఈసం రాజశేఖర్,వాగబోయిన కౌసల్య, జవ్వాజి అరుణ, బి. కౌసల్య,కోర్స ఆదినారాయణ , పి.కాంతారావు, ఊకే వెంకటేశ్వర్లు, నునావత్ నరసింహ రావు, పాఠశాల హెచ్ఎం రమేష్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి ,వెన్నెల, ప్రమీల, శరత్ బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలకు సౌండ్ సిస్టం అందించడం చాలా సంతోషమని పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధిలో వారి సహకారం తీసుకుంటానని పాఠశాలను ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. సౌండ్ సిస్టం అందజేసిన 1998–1999 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.



# కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం

**– కెసిఆర్ ముమ్మాటికి జాతిపితే... కాదంటే వారి కర్మ**
**– అన్నం పరబ్రహ్మ స్వరూపం... అన్నదానం మహాభాగ్యం**
**– బిఆర్ఎస్ నేత నవతన్**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 73వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నవతన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లోని పేదలకు నవతన్ తోపాటు పార్టీ కార్యకర్తలు నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నవతన్ మాట్లాడుతూ 60 ఏళ్ళుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాల నిర్వహించినప్పటికీ సాధ్యం కాలేదని మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్వహించిన పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు జాతిపిత గా గుర్తించి మాట్లాడుతుంటే కొంతమంది దుష్టశక్తులకు కళ్ళేర్రిగా ఉందని వ్యాఖ్యానించారు. అయినా కెసిఆర్ ను జాతిపిత అని సంబోధించుకోవడంలో సందేహం లేదని, దానిని కాదంటే వారి కర్మేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. సామాన్య, పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాక దేశానికే అన్నదాతగా ఉన్న రైతన్నలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే రైతుల రుణమాఫీ, రైతుబంధు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించిన ఘనత కూడా కెసిఆర్ జైను అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిన వ్యక్తి కెసిఆర్ ఏందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ దినోత్సవ వేడుకలు

- టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సింగరేణి అభివృద్ధి
- టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కూసన వీరభద్రం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీబీజీకేఎస్ కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కూచన వీరభద్రం మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే రోజులలో మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని మాట్లాడటం జరిగినది. ఈ రోజుల్లో సింగరేణిలో 20వేల మంది పైచిలుకు యువ ఉద్యోగులు పనిచేస్తున్నారని, దానికి కారణం కేసీఆర్ మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సెంట్రల్ జాయింట్ సెక్రటరీ వాసికర్ల కిరణ్ కుమార్,సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్,సెంట్రల్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్ ,సివిల్ ఇంజనీరింగ్ పిట్ కార్యదర్శి మోయ సూర్యనారాయణ,మెయిన్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ జై పాల్ ,అమర్, శ్రవణ్, రమేష్ ,ఎలిది వెంకటేశ్వర్లు ,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకంలో మహిళలకు ఉచిత గ్యాస్ పొయ్యి, సిలిండర్లు

**–లబ్ధిదారులకు అందించిన బిజెపి నేతలు భూక్యా రమేష్,చిలుకూరి రమేష్**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ పోయ్యి,సిలిండర్లను మంగళవారం పంపిణి చేసారు. మండల పరిధిలోని కొమ్ముగూడెం,పడమటి నర్సాపురం, కాకర్ల, గుండ్లరేవు, బేతాలపాడు, సూరారం గ్రామాలకు చెందిన 50 మహిళలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ పొయ్యి,సిలిండర్లను బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అందచేసారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోడీ నిధులను విడుదల చేస్తున్నారని తెలిపారు. వికసిత్ భరత్ జి రామ్ జి పథకంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి రామారావు,ఉపాధ్యక్షుడు ధారావత్ బాలకిషన్, యువమోర్చా అధ్యక్షుడు గూగులోత్ రాంబాబు,గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి,కార్యదర్శి గూగులోత్ బాబూలాల్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# చింతకుంటకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**–ఐటీడీఏ ఏపీఓకు సర్పంచ్ మచ్చ నర్సింహారావు వినతిపత్రం అందజేత**



అశ్వాపురంసూర్య మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట గ్రామంలో ఉన్న ఆదివాసి గిరిజనుల కాలనీకి తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించాలని సర్పంచ్ మచ్చ నర్సింహారావు మంగళవారం ఐటీడీఏ ఏపీఓ డేవిడ్ రాజుకు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వలస గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, హరిజనులు, ముస్లిం మైనారిటీ కుటుంబాలు విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ లేకపోవడం వల్ల సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, కాలరా వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చింతకుంట కాలనీలో నివసిస్తున్న కుటుంబాల సమస్యలను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుని విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బేతం రామకృష్ణకాంగ్రెస్ పార్టీ నాయకులు తూము పెద్ద రాఘవులు, మానది వెంకన్న, బచ్చు వెంకటరమణ, బారాసు సంపత్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ ఎస్అండ్ పిసిలో 4 రోజుల ట్రాఫిక్ కంట్రోల్ పై శిక్షణా ప్రారంభం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)–సింగరేణి వ్యాప్తముగా గల ఎస్అండ్ పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా ఈనెల 17.నుండి 20 వరకు కొత్తగూడెం ఎస్అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ నందు ప్రారంభమయ్యాయి. 54 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా అయన మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యమన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని తెలిపారుఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**–ఆశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు**

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న మానవీయ వృద్ధాశ్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడె అమరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన నాయకులు, తెలంగాణ తొలి మరియు మలిదశ ఉద్యమాల్లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మరి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి, నెల్లిపాక సర్పంచ్ మంద్రు రామకృష్ణ, మల్లెమడుగు ఉప సర్పంచ్ గాడుదుల మహేష్, పార్టీ నాయకులు కందుల కృష్ణ అర్జున్‌రావు, ద్దైద నారాయణరెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి, నక్కబోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ను గెలిపించారు... అభివృద్ధి సంగతి నేను చూస్తా



– ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానంతో ఇల్లందు పట్టణ ప్రజలు అభ్యర్థులను గెలిపించారని, ఇక అభివృద్ధి సంగతి తాను చూసుకుంటానని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. పట్టణంలో త్రాగినీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు తదితర మౌలిక సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధులను రప్పించే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇల్లందులో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఆదరణ ఎంతో గొప్పదని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు పనిచేస్తారని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన సంబంధిత వార్డు కౌన్సిలర్ కు తెలియపరిస్తే తక్షణమే పరిష్కారం లభిస్తుందని అన్నారు. పాలకవర్గ చైర్మన్, సభ్యులు ప్రజలను తమ సొంత తోబోట్టువులుగా చూసుకోవాలని, వారి సమస్యలను తమ సమస్యలుగానే భావించి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు సైతం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. పాలకవర్గ సభ్యులు గెలవగానే సరిపోదని, ఉదయాన్నే లేచి తమ వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులకు చెప్పి పరిష్కరించుకోవాలని కోరారు. ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పాలకవర్గం పనిచేయాలని, ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని, అవినీతి అక్రమాలకు తావివ్వకుండా స్వచ్ఛమైన పరిపాలన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన నూతన చైర్మన్, కౌన్సిల్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డేనియల్ మాట్లాడుతూ



ధనిక, పేద తారతమ్యాలు చూడకుండా పేదవాని పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, ఇందుకు నిదర్శనం ఇల్లందు మున్సిపాలిటీ పాలక వర్గమేనని అన్నారు. కోట్ల రూపాయలు ఎర చూపినప్పటికీ పనిచేసే కార్యకర్తల వైపే కాంగ్రెస్ అధిష్టాన వర్గం మొగ్గు చూపుతోందని అన్నారు. అనంతరం వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కాసేపు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, చల్లా శ్రీనివాస్, మండల రాము, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, పట్టణ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రారంభమైన అమ్మానాన్న పిల్లలు చారిటబుల్ ట్రస్ట్...

**–ట్రస్ట్ ఆధ్వర్యంలో రామాలయానికి రూ 1,0116,లు అందజేత.**
**– శ్రీరంగపురం ప్రాథమిక పాఠశాలకు రూ 10,వేలు అందజేత..**
**–మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ..**
**–వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ...**
**–సొంత ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం...**
**–చైర్మన్ జాడి మాధవరావు..**






కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–మహాశివరాత్రి పర్వదినాన కరకగూడెం మండలంలో అమ్మ నాన్న పిల్లలు చారిటబుల్ ట్రస్ట్ తమ కార్యకర్తలను ట్రస్ట్ చైర్మన్ జాడి మాధవరావు తమతల్లి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా అనంతరం గ్రామపంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్న రామాలయానికి రూ 1లక్ష 116 లు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం శ్రీరంగపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు పాఠశాల అవసరాల నిమిత్తం రూ 10వేలు అందజేశారు. తదనంతరం మండల పరిధిలోని పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం తాటి గూడెం గ్రామపంచాయతీలో వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేసి ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ జాడి మాధవరావు మాట్లాడుతూ. తమ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమను ఉన్నత చదువులు చదివించడంతో మేము ఈ స్థాయిలో ఉండి మరల సొంత మండలానికి సేవ చేసే అదృష్టం దక్కడం తమకంతగానో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మండలంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా అమ్మానాన్న పిల్లలు ట్రస్టు పనిచేస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ప్రోత్సహించే విధంగా 10వ తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను గుర్తించి వారికి నగదు బహుమతి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ట్రస్టు ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు మండలంలో ట్రస్ట్ సమితి సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని వారి ద్వారా సమాచారం అందిస్తే తక్షణమే సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. తదనంతరం అనంతారం రామాలయ కమిటీ సభ్యులను శాలవతో సత్కరించారు. ట్రస్ట్ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి ఆలయ అభివృద్ధిలో ట్రస్టు భాగస్వామ్యం కావడం పట్ల వారు ఆనంద వ్యక్తం చేశారు. ట్రస్టు సేవలను ఉపయోగించుకుంటూ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు పూజా మాధవ్, కార్యదర్శి జాడి దేవేంద్ర వరప్రసాద్, ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామనాథం, జాడి కోటేశ్వరరావు, మండల కమిటీ నాయకులు రామంటెంకి పూర్ణచందర్రావు,సతీష్ దినేష్,దుర్గం ప్రేమ్ జాడి విజయ్, యువకులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేఖ స్వరూపను సన్మానించిన ప్రముఖ న్యాయవాది



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపల్ ఎనిమిదవ వార్డు నుండి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రేఖ స్వరూప రవి శంకర్ ను ప్రముఖ న్యాయవాది ఎస్. సత్యనారాయణ దంపతులు శాలువాతో సత్కరించారు. వార్డు ప్రజల ఆధారాభిమానాలతో గెలుపొందిన రేఖ స్వరూప సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా స్వరూప భర్త రేఖ రవిశంకర్ వార్డులో ఏ సమస్య వచ్చినా అధికారులను సంప్రదించి పరిష్కరించడం, అవసరమైతే తన సొంత డబ్బు ఖర్చు చేసి వార్డు ప్రజల అవసరాలను తీర్చడం వారి గెలుపుకు ముఖ్య కారణమని సత్యనారాయణ అన్నారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ ఇంకెన్నో పనులు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## పలు అభివృద్ధి పనుల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందజేత



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆళ్లపల్లి మండల పలు గ్రామ పంచాయతీల సర్పంచులు కార్యకర్తలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి పలు పంచాయతీల సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు ఇందిరమ్మ ఇల్లు,పలు అభివృద్ధి పనుల సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం రామనరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్,సర్పంచులు సుతారి రమాదేవి,పాయం సూర్యకాంతం,మోకాళ్ళ చంద్రశేఖర్, కల్తి వెంకటేశ్వర్లు, మర్కోడు ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పర్వీన్, వార్డు మెంబర్లు నరేందర్, రామారావు,రత్నకుమారి, పార్టీ నాయకులు సుతారి కృష్ణ,పాయం సత్యనారాయణ,కార్యకర్తలు ముప్పారపు రాము,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతుల్లో పాల్గొన్న జూలూరుపాడు మండల పరిధిలోని సర్పంచ్‌లు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న సర్పంచుల శిక్షణ తరగతులకు జూలూరుపాడు మండల పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు హాజరయ్యారు.పాల్వంచ నవభారత్ లోని మన్మోహన్ సింగ్ విశ్వవిద్యాలయం పాల్వంచ నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్ విశ్వవిద్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ సర్పంచు లకు పంచాయితీ రాజ్ చట్టం,గ్రామ పరిపాలనా వ్యవహారాలు,భాధ్యతలపై శిక్షణా కార్యక్రమలో వివరించారు.గ్రామ పంచాయితీ పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి,సర్పంచ్ ల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎంపీఓ తులసిరామ్, సర్పంచ్ లు కొరసా రమేష్, భూక్య ప్రసాదు, గుగులోతు సునీత, లావుడియా ధ్వలి,ధరంసోత్ పద్మ, బానోతు మంగీలాల్, భూక్యా అరుణ, భూక్యా చంద్రబాబు, బుక్య లక్ష్మీ, బానోతు బుల్లి, బోడా దుర్గా, బానోత్ జ్యోతి,అక్కుల నరసింహారావు, బానోతు కృష్ణ, లకావత్ రెడ్డి, గడిగ సింధు, సంగం లక్ష్మీకుమారి, బాదావత్ రాంబాబు, బానోతు సుమలత, తాటి సువార్త, చింత జగన్నాథం, అంగోతు రామారావు, గంగావత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ 72వ పుట్టినరోజు వేడుకలు





**– కేక్ కట్ చేసి మొక్క నాటిన కాపు కృష్ణ.**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)– కొత్తగూడెం ఏరియాలో రామవరంలోని టిబిజికెఎస్ కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలో కేక్ కట్ చేసి మొక్క నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.రాబోయే రోజులలో మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా 17వేల మంది పైచిలుకు యువ ఉద్యోగులు ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఎక్స్టర్నల్ గా 5000 పైచిలుకు ఉద్యోగాలు కనిపించడం జరిగిందన్నారు.గతం లో పెండింగ్ ఉన్న 3200 పై చిలుకు ఉద్యోగులు ఒకే దెబ్బ కు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. దాదాపు కొత్త కార్మికులు 25 వేల మంది పనిచేస్తున్నార అంటే దానికి ఒకే ఒక్క కారణం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు.తనకు తెలంగాణ మీద సింగరేణి మీద ప్రేమ ఉన్న తెలంగాణ సింగరేణి బాగుండాలని కోరుకునే మొదటి వ్యక్తి కేసీఆర్ మాత్రమే నన్నారు. ప్రజల మంచి కోరుకునే వ్యక్తి ఎప్పటికీ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఎప్పటికీ ప్రజలకు అండదండ కేసీఆర్ అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, బోరింగ్ శంకర్, విజయకుమార్, వెంకటేష్, కోటేశ్వరరావు,రాజేష్, తిరుపతి,షోయబ్, షణ్ముఖ అమన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ జేపీసీ నుండి ఆదురు రవి బహిష్కరణ

**– మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్**



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మాదిగ జేఏసీ సంఘం నుండి ఆదూరి రవిని బహిష్కరిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ పేర్కొన్నారు.మాదిగ జేఏసీ సంఘం ఐక్యతను దెబ్బతీసే విధంగా, సంఘం లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపణల నేపథ్యంలో, మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్న ఆదురు రవి ని సంఘం నుండి తక్షణమే బహిష్కరించడం జరుగుతున్ననీ అన్నారు.ఈ నిర్ణయం మాదిగ జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రమర్తి రవి ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీసుకోబడినదని అన్నారు.సంఘం నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాన్ని ఉపయోగించుకునే ఎవరినైనా సహించబోమని స్పష్టం చేస్తున్నాము. మాదిగ జేఏసీ సంఘం సామాజిక న్యాయం, హక్కుల సాధన, ఐక్యత కోసం కట్టుబడి పనిచేస్తూనే ఉంటుంది. సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని గౌరవించి, సంఘ ఐక్యతను కాపాడాలని కోరుతున్నామనీ అన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**–పోతురాజు రవి ఆధ్వర్యంలో రక్తదానం**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలో సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు కొత్తగూడెం పట్టణ యువజన అధ్యక్షుడు పోతురాజు రవి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దెల సుధీర్, సునీల్ ,సూర్యం పాల్గొని రక్తదానం చేసారు.

# పోడు సాగుదారులను ఇబ్బందులు పెట్టొద్దు

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పోడు సాగుదారులను ఇబ్బందులు పెట్టవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్ పాషా నాయకత్వంలో పాయకారి యానంబైలు, చాతకొండ రేంజ్ పరిధి వైల్డ్ లైఫ్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి (ఎఫ్.డి.ఓ)ని కోరారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా మండల పరిధిలోని మందెరికలపాడు, సత్యనారాయణపురం, సారెకల్లు, కారెకట్టు, ప్రభాత్ నగర్, ఉలవనూరు, రేగులగూడెం తదితర ప్రాంతాలలో పోడు సాగుదారుల సమస్యపై ఎఫ్.డి.ఓని కలిసి ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులను చీటికిమాటికి ఇబ్బందులకు గురి చేయవద్దని పేర్కొన్నారు. 2023లో సర్వే చేసిన భూములలో ట్రెంచ్ కొట్టడానికి ప్రయత్నించొద్దని గిరిజన, గిరిజనేతర పేదలు గత 30, 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడానికి ప్రయత్నించొద్దని ఎఫ్.డి.ఓ బాబుని కోరారు. అనంతరం పోడు సాగుదారులతో మాట్లాడుతూ కొత్తగా పోడు నరకవద్దని పాత భూములు సాగు చేసుకోవాలన్నారు. కొత్తగా పోడు నరికితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నందున 2023 కంటే ముందు ఉన్నటువంటి పోడు భూములు సాగు చేసుకోవడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, వైఎస్.గిరి, పాల్వంచ మండల నాయకులు, ప్రజాసంఘాల కార్యకర్తలు వేములపల్లి శ్రీనివాసరావు, చిల్లా కృష్ణ, చెన్నయ్య, శర్వ రాజేష్, బి.మోహన్, ఉపసర్పంచ్ కే.నాగరాజు, సారయ్య, గండికోట దేవేందర్, సంపత్, మడకం కృష్ణ, బీమా, రాజు, చిన్న వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు.





లక్ష్మీకొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ భవన్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు హాజరై కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి,కెసిఆర్ ఉద్యమ స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి తెలంగాణ భవన్ ఆవరణంలో మొక్కలు నాటి కెసిఆర్ లాంగ్ లీవ్ అంటూ నినాదాలు చేశారు. అంతేగాక బాపు కెసిఆర్ నిండు నూరేళ్లు జీవించాలని నిండు మనసు తో ఆమె కోరుకున్నారు.బంగారు తెలంగాణ బాపు వల్లనే సాధ్యమవుతుందని తెగింపు, కొట్లాడే ధైర్యాన్ని తెలంగాణా ప్రజలకు అలవాటు చేసింది బాపు మాత్రమేనని సీతా లక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్రా నాయకులు ఉద్యమ నేత వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి, రుక్మంగాధర్, ప్రసాద్, వేణు, బి శ్రీను, అహ్మద్, శ్రీధర్, పూర్ణ,శ్రీకాంత్ రామాకాంత్, వైల్డ్ ఫైర్ కన్ని సర్పంచ్ లు శ్రీకాంత్, కార్పొరేటర్ లు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యల్లంకి సీతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన యల్లంకి సత్యనారాయణ,లకావత్ గిరిబాబు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు యల్లంకి నాగేశ్వరరావు మాతృమూర్తి యల్లంకి సీతమ్మ వృద్ధాప్యంతో మరణించారు.సీతమ్మ మరణించిన సమాచారం అందుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సీతమ్మ కుమారుడు నాగేశ్వరరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, మండల నాయకులు నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పెండ్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య కథ నిజమైంది

**-యశ్వంత్‌ది యాక్సిడెంట్ కాదు...**
**పథకం ప్రకారం అత్యాయత్నం.**
**-రూ.2 కోట్ల ఇన్సూరెన్స్ కోసం**
**స్నేహితుల దారుణం**
**-సారపాక వద్ద నిందితుల అరెస్ట్**



అశ్వాపురం/బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- శనివారం అర్ధరాత్రి మోతి సమీపంలో రోడ్డుపై రక్తస్రావంతో కొట్టుమిట్లాడుతూ పడిపోయిన యువకుడు యశ్వంత్ ఘటనను మొదట "రోడ్డు ప్రమాదం"గా చిత్రీకరించారు. అయితే అది ప్రమాదం కాదని, ముమ్మాటికి పథకం ప్రకారం చేసిన హత్యాయత్నమని సూర్య దినపత్రిక ముందుగానే వెలుగులోకి తీసుకువచ్చిన కథనం నిజమైంది.

-ఘటన ఎలా జరిగింది?

సమాచారం ప్రకారం, యశ్వంత్‌ను అతని స్నేహితులైన కట్టా సాయి దీపక్ , భాను ప్రకాష్‌లు మోతి సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గుడి దగ్గరకు తీసుకువెళ్లారు. అక్కడ మద్యం తాగించి ముందే వేసుకున్న పథకం ప్రకారం స్కూటీపై ఉన్న యశ్వంత్ తలపై ఇనుప రాడ్‌తో బలంగా దాడి చేశారు. తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావం అధికమై యశ్వంత్ అక్కడికక్కడే కుప్పకూలాడు. అనంతరం ఘటనను యాక్సిడెంట్‌గా చూపిస్తూ అతన్ని భద్రాచలం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

**-పోలీసుల దర్యాప్తు**

సమాచారం అందుకున్న బూర్గంపాడు ఎస్సై మేడా ప్రసాద్ భద్రాచలం ఆసుపత్రికి వెళ్లి యశ్వంత్ పరిస్థితిని పరిశీలించి వివరాలు సేకరించారు. విచారణలో కీలక విషయాలు బయటపడ్డాయి. గత ఏడాది నవంబరులో యశ్వంత్ పేరుతో రూ.2 కోట్ల ఇన్సూరెన్స్ పాలసీ తీసి, మరణం సంభవిస్తే లాభదారుడిగా కట్ట సాయి దీపక్ పేరును చేర్చినట్లు తెలిసింది. ఈ డబ్బు కోసం ముందే పథకం వేసి హత్యాయత్నం చేసినట్లు పోలీసుల అనుమానం బలపడింది. భాను ప్రకాష్ యాక్సిస్ బ్యాంక్‌లో సేల్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. ఈ ఆర్థిక లావాదేవీలపై కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు.

**- నిందితుల అరెస్ట్**

నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు భద్రాచలం నుంచి కారులో వస్తుండగా కట్టా సాయి దీపక్ , భాను ప్రకాష్‌లను ఎస్సై మేడ ప్రసాద్ అరెస్ట్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. బంధువుల ఆవేదన "స్నేహితులే ఇలా ద్రోహం చేయడం దారుణం. ఇలాంటి వారిపై కఠిన శిక్ష విధించాలి" అని యశ్వంత్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

**-సూర్య ముందే చెప్పింది -- యాక్సిడెంట్ కాదు... హత్య!**

ఇప్పుడు నిజం బయటపడింది. ఈ కేసులో ఇంకా ఎలాంటి సంచలన విషయాలు వెలుగులోకి వస్తాయో చూడాలి.

## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు



దమ్మపేట ,సూర్య (మేజర్ న్యూస్)- హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. దమ్మపేట మండలం మల్కారం గ్రామానికి చెందిన గుడిమెట్ల పోచమ్మ తన ఫిర్యాదులో 2022 జులై 7 తేదీన సాయంత్రం ఆమె బావ గుడిమెట్ల నాగేంద్రరావు తన భార్య పిల్లలతో అన్నపురెడ్డి పల్లి వెళ్లారని, తన బావ ఇంటిలో ఎవరూ లేనందున ఆరోజు తన అత్త సుబ్బలక్ష్మి (50) మరియు తన కొడుకు ఆకాష్ (7) తన అత్తతో కలిసి తన బావ ఇంటిలో నిద్రపోవుటకు రాత్రి 7 గంటలకు తన బావ గుడిమెట్ల నాగేంద్రరావు ఇంటికి వెళ్లి పడుకున్నారు. తన బావ గుడిమెట్ల నాగేంద్రరావు తన అమ్మ సుబ్బలక్ష్మికి మర్సటి రోజు ఉదయం ఫోన్ చేసినా ఫోను ఎత్తలేదని, తన ఆడబిడ్డ భర్త మల్లవరపు శ్రీనివాసరావుతో చెప్పగా తాను మరియు తన భర్త కోర్రాజులు కలిసి తన అత్త పడుకున్న ఇంటికి వెళ్లి చూడగా తన అత్త గుడిమెట్ల సుబ్బలక్ష్మి తన కుమారుడు ఆకాష్ అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉన్నారని తెలియ పరచగా తాను మరియు కొంతమంది వెళ్లి చూడగా మంచంపై పడుకొని కదల్లేని స్థితిలో ఉన్నారని వారిని పరిశీలించి చూడగా తన అత్త గుడిమెట్ల సుబ్బలక్ష్మి నోటి నుండి ముక్కు నుండి రక్తం కారు చున్నదని అత్తకు గడ్డం క్రింద కమిలిన గాయము ఉన్నాయి. అదేవిధంగా తన కుమారుడు ఆకాష్ కు ఎడమ వైపు గడ్డం, పై కమలి ఉన్నదని, ఆ ఇద్దరినీ ఎవరో చంపినట్లు గా అనుమానంగా ఉన్నదని దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ హెచ్ ఓ ఎస్సై కే శ్రావణ్ కుమార్ కేసు నమోదు చేసారు. అనంతరం అప్పటి అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి .బాలకృష్ణ అనుమానస్పదం మృతిని చాకచక్యంగా దర్యాప్తు చేసి, దర్యాప్తులో గుడిమెట్ల పోచమ్మ యొక్క ఆడబిడ్డ భర్త ఈస్ట్ గోదావరి జిల్లా ఉంద్రాజ వరం మండలం, వలివేణు గ్రామానికి చెందిన మల్లవరపు శ్రీనివాసరావు ఈ రెండు హత్యలు చేశాడని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించి న అనంతరం మల్లవరపు శ్రీనివాసరావు పై నేరం రోజు అయినది. కోర్టులో శ్రీనివాసరావుకు జీవిత ఖైదు, వెయ్యి రూ.1,000/- జరిమానా, జరిమానా చెల్లించని యెడల ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి సి.హెచ్. శ్రీను లు సహకరించారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ను సన్మానించిన జేవీఎస్ చౌదరి



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలితా కుమారికి ఘన సన్మానం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు కలిసి ఆమెకు అభినందనలు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త జేవీఎస్ చౌదరి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో లలితా కుమారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ థియేటర్ మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు పలువురు విద్యాసంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను సన్మానించారు. డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన లలితా కుమారికి అందరూ అభినందనలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం లలితా కుమారి మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

## 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సారయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం మూలంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు రక్తం ఇవ్వడం జరుగుతుందన్నారు.



## ఘనంగా ఇల్లందులో కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు పట్టణ టిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల మాట్లాడుతూ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సూచన మేరకు ఇల్లందు నియోజకవర్గ క్యాంపు కార్యాలయం నందు కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దమ్మపేటలో న్యాయవాదుల ధర్నా



**- సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే జారె**

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- దమ్మపేటలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం నిర్వహించారు. ఈ ధర్నా ర్యాలీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని సంఘీభావం తెలిపారు. హైదరాబాద్‌లో న్యాయవాది ఖాధీర్ హత్యను ఖండిస్తూ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేకంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదులు సమాజంలో న్యాయం కోసం పోరాడే శక్తులని వారి భద్రత రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు ఖాధీర్ హత్య ఘటన బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారున్యాయవాదుల రక్షణకు చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## వితంతు పింఛన్ వెంటనే మంజూరు చెయ్యాలి - బీజేపీ

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని గాంధీనగర్‌కు 44 వ డివిజన్‌కు చెందిన దొమ్మాటి పద్మ అనే నిరు పేద మహిళ. భర్త చనిపోయి 5 సంవత్సరాలు గడుస్తున్నా వితంతు పింఛన్ రావడం లేదు. సదరు మహిళకు పింఛన్ కోసం గతంలో కూడ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాల్వంచ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వితంతు పింఛన్ మంజూరు చెయ్యాలని కోరటం జరిగినది. కానీ పింఛన్ మంజూరు కాకపోవడం బాధాకరమని పొనిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు దొమ్మాటి పద్మ భర్త దొమ్మాటి మొగిలయ్య గారు 29-12-2020 తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, ఆ వెంటనే ఆమె పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటివరకు పింఛన్ మంజూరు కాలేదని అన్నారు. ప్రస్తుతం ఆమె తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతుందని ,ఆమెకు ఒక్క కుమార్తె ఉందని ఆమె కూలి పనులు చేస్తూ తల్లిని పోషిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మానవీయ దృక్పథంతో స్పందించి, అర్హత ఉన్న వితంతు మహిళ దొమ్మాటి పద్మ కు తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, బాధిత మహిళకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతల చెరువు తులసమ్మ,బొంకూరి బుచ్చమ్మ,కొత్తపల్లి విజయ్,బాలాజీ నాయక్ లు పాల్గొన్నారు.

